


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 03-12-2025 సంపుటి: 07 సంచిక 206 పేజీలు: 8 వెల: రూ 3-00


# త్వరలో ఏర్పాటు..

## సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



అమరావతి, డిసెంబర్ 2: ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపుపై అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.'ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యరూపం దాల్చాలి. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి' అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.సమీక్షలో సీఎం చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వం చేసిన పనులపై ఆయన మాట్లాడారు. 'అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ. 9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించింది' అని విమర్శించారు. కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ. 7.92 కోట్ల అదనపు నిధులు విడుదలకు ప్రభుత్వం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేసింది. రాయలసీమ యూనివర్సిటీలో భవన నిర్మాణాల చెల్లింపులకు నిధులు వెచ్చించాలని సూచించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నత విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది.

## కేంద్రం కీలక నిర్ణయం.. రాజ్‌భవన్ పేరు లోక్ భవన్‌గా మార్పు..








ప్రధాన మంత్రి కార్యాలయం పేరును కేంద్ర ప్రభుత్వం సేవాతీర్థ్ గా మార్చింది. ఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయం నూతన భవనానికి ఈ నామకరణం చేసింది. ప్రధాన మంత్రి కార్యాలయం పేరును సేవాతీర్థ్‌గా, రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్ గా మారుస్తున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యాలయం నవంబర్ 25న ఒక ప్రకటన జారీచేసింది.ఆ మేరకు ఇవాళ పీఎంఓకు సేవాతీర్థ్‌గా నామకరణం చేసినట్లు కేంద్రం తెలిపింది. అదేవిధంగా కేంద్రం నిర్ణయం మేరకు ఇప్పటికే పలు రాష్ట్రాలు తమ రాష్ట్రంలోని రాజ్‌భవన్‌కు లోక్‌భవన్‌గా పేరు మార్చాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇవాళ రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చనుంది. ఈ మేరకు ఓ ప్రకటన చేసే అవకాశం ఉంది.

## ఎన్నికల సంస్కరణలపై వచ్చే వారంలో చర్చ..

### కేంద్రం, విపక్షాల మధ్య కుదిరిన అంగీకారం



న్యూఢిల్లీ: **(గోదావరి ప్రతినిధి)** పార్లమెంటు శీతాకాల సమావేశాల రెండోరోజైన మంగళవారం కూడా పార్లమెంటులో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'పై విస్తృత చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో తలెత్తిన ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. కేవలం ఎస్ఐఆర్ పైనే కాకుండా ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు తాము సిద్ధంగా ఉన్నట్టు కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే ఎస్ఐఆర్‌పై వెంటనే చర్చ జరగాలని ఉభయసభల్లోనూ విపక్షాలు పట్టుబడుతున్నాయి. చర్చకు తాము సిద్ధమేనని, అయితే గడువు పెట్టవద్దని విపక్షాలను కేంద్రం కోరింది. బీఏసీలో నిర్ణయించిన ప్రకారం 'వందేమాతరం'పై తొలుత చర్చ జరగాలని, ఆ తర్వాత అన్ని ముఖ్యమైన అంశాలపైనా చర్చించవచ్చని ప్రభుత్వం సూచించింది. ఈనెల 7వ తేదీతో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దీనిపై తొలుత చర్చించేందుకే తాము ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించింది.కాగా, ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరిపారు. వచ్చే వారంలో ఎన్నికల సంస్కరణలపై చర్చ చేపట్టందుకు కేంద్రం ఈ సమావేశంలో అంగీకరించింది. ఆ ప్రకారం ఈనెల 8వ తేదీ సోమవారంనాడు తొలుత 'వందేమాతరం'పై చర్చ జరుగుతుందని, 9-10 తేదీల్లో ఎన్నికల సంస్కరణలపై చర్చ ఉంటుందని తెలిసింది.

## ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ ని కలిసిన ఎంపీ



కర్నూలు :-ఢిల్లీలోని పార్లమెంటులో గల టీడీపీ పార్లమెంటరీ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు...పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, మొంథా తుఫాను ప్రభావం వలన రాష్ట్రంలో జరిగిన నష్టం అంచనా సమగ్ర నివేదికను కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్ కు అందించేందుకు వచ్చిన లోకేష్ ను కలిసి శాలువాతో సత్కరించారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు జిల్లా లో మొంథా తుఫాను వల్ల కలిగిన నష్టాన్ని లోకేష్ కి వివరించారు...

## 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలి

### 10 వ తరగతి పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, డిసెంబర్ 02 జిల్లాలో 10వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్‌శాతం జీరో ఉండాలని అదే విధంగా 10వ తరగతి పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు.. మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తూ 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులు ఎంత మంది ఉన్నారనే విషయాన్ని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆరా తీశారు?? 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి వారిని ఒప్పించి మరల డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలకు పిలిపించి 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు... ఒకవేళ వారి తల్లితండ్రులు ఏమైనా పనుల మీద ఇతర ఊర్లకు వెళ్తే వారి పిల్లలను సీజనల్ వసతి గృహాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఎట్టి పరిస్థితుల్లోనూ 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలన్నారు. 10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకోవాలని టీవీ లు చూడటానికి, ఫోన్ లు వాడటానికి ఎక్కువ సమయం కేటాయించకుండా, ఈ దశలో చదువుకు ఎక్కువ సమయం కేటాయించి బాగా శ్రద్ధగా కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడి అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని తెలిపారు... ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు బాగానే అర్థం అవుతున్నాయా?? సబ్జెక్ట్ పరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఓపికతో వివరిస్తున్నారా ?? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయనే దానిమీద ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే సమస్యల గురించి కలెక్టర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 10 వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు గాను జిల్లాలో డిసెంబర్ 6 నుంచి 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి సబ్జెక్ట్ టీచర్ ఉదయం సమయంలో వారు సాయంత్రం నిర్వహించే పరీక్షకి సంబంధించిన ప్రశ్నల గురించి విద్యార్థులతో రివిజన్ చేయించి సాయంత్రం పరీక్ష నిర్వహించాలన్నారు.. సంబంధిత వివరాలు జిల్లా కేంద్రం పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు..




# సంపాదకీయం

బుధవారం 03-12-2025

## సర్.. బేజార్...

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటిషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్టుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్హేతుకమైన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో నిర్ణయించడం జరుగుతోంది. ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లుకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్‌ఒ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాలతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డాక్యుమెంటేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. బిఎల్‌ఒలు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్న నిబంధన కాగితాలపైనే కనిపిస్తోంది. ఓటర్లు స్థానికంగా నివాసం ఉంటున్నట్టు ఇప్పుడు నిరూపించుకోవలసి వస్తోంది. గతంలో ఓటు వేసినా, అప్పటి ఓటర్ల జాబితాలో తన పేరు ఉన్నా సరే ఇప్పుడు పాత రికార్డులతో పనిలేకుండా తాను స్థానికుడిననే చట్టబద్ధతగా నిర్ధారించుకోడానికి రుజువు చూపించక తప్పడం లేదు. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది. సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు. అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణకు మించి కోర్టు ఈ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత పునాదులను పరిశీలించడం చాలా ముఖ్యం. అదే విధంగా గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లోనే ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ పని ఒత్తిడికి తట్టుకోలేక ఉత్తరాదిన పులువులు బూత్ లెవల్ ఆఫీసర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు. సర్వేష్ అనే బీఎల్వో వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. రెండు పేజీల కానీ పని ఒత్తిడి తట్టుకోలేకపోతున్నానని చెప్పుకొచ్చాడు.

## జవహర్ నగర్ చెత్త డంపుతో అనేక వ్యాధులు

### స్థానికుల సమస్యలను పరిష్కరించాలి

### ఎంపి ఈటల

మేడ్చల్ డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)జవహర్ నగర్ డంప్ యార్డ్ ను ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఒకనాడు జనాలు లేనప్పుడు డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ లో ఏర్పాటు చేశారు. అప్పుడు 300 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది 10 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. దమ్మాయిగూడ జవహర్ నారపల్లి ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు ఈ డంపింగ్ యార్డు వల్ల ఇబ్బంది పడుతున్నారు. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ కొనసాగడం దుర్మార్గమని అయన అన్నారు.బీజేపీ కొట్లాడడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేస్తే.. అప్పటి ప్రభుత్వం 2017 లో నగరం నాలుగు మూలలా చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అఫిడవిట్ దాఖలు చేసింది కానీ చేయలేదు. 2021, 22, 25 మూడుసార్లు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంది. చెత్త లారీలు కప్పు లేకుండా తిరగడం వల్ల ప్రజలమీద ఆ



చెత్త పడుతుంది. ఇక్కడ నివసించే లక్షల మంది ప్రజలు ఇళ్లలో, ఫ్యాక్టరీలో పని చేసి బ్రతికే కడు పేద ప్రజలు. వారు కష్టపడి సంపాదించే ప్రతి పైసా హాస్పిటల్ కోసం ఖర్చు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు.వాసనతో శ్వాసకోశ వ్యాధులు, కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయి. చివరికి పిల్లలు కూడా పుట్టడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా.. పేద ప్రజల రక్తం తాగుతుంది ఈ ప్రభుత్వం. ప్రజల జీవితాలతో చెలగాటమడుతుంది. నేను ఎంపీ అయ్యాక ప్రభుత్వానికి మొర పెట్టుకున్న కూడా పట్టించుకోవడం లేదు. నగరం నాలుగు మూలలా డంపింగ్ యార్డులు స్ప్రెడ్ చేయమని కోరాం అయినా వినడం లేదు. గ్రామస్థులు ఆక్సిడెంట్స్ తో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు.ప్రజలు ఎవరైనా అడ్డుకుంటే డ్రైవర్లతో దాడులు చేయిస్తున్నారు. శంకర్ అనే యువకుడు మీద దాడి చేశారు. సమస్య పరిష్కారం చెయ్యకపోతే, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయకపోతే చూస్తూ బీజేపీ ఊరుకోదు అని హెచ్చరిస్తున్నాం. గతంలో ఇక్కడ ఎంపీ గా పనిచేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాడు, ఆయనకు ఇక్కడి ప్రజల బాధలు తెలుసు సమస్య పరిష్కరిస్తాం అనుకున్నాం అయినా పరిష్కారం కావడం లేదు. తీవ్రంగా హెచ్చరిక చేస్తున్నా. ఒకే దగ్గర చెత్త వేయవద్దు. ఇక్కడ ఉన్న గుండ్ల చెరువునుండి ఎదులాబాద్ చెరువు వరకు అన్ని చెరువులు కలుషితం అయ్యాయి. మూసీ కెమికల్ కంటే ఇది ప్రమాదకరం. భూగర్భ జలాలు కూడా విషపూరితం అయ్యాయి. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. .

## బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

### బీసీ ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్

నల్లగొండ, డిసెంబర్ 02 : ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశ పెట్టాలని బీసీ ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బీసీ సంక్షేమ శాఖలో బీసీ ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాల్లో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 30 ఏళ్లు పని చేసినా బీసీ ఉద్యోగులు ఎలాంటి ప్రమోషన్ లేకుండానే ఉద్యోగ విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. మండల్ కమిషన్, పార్లమెంట్ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫారసు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించడానికి చట్ట పరమైన, రాజ్యాంగ పరమైన, న్యాయ పరమైన అడ్డంకులు అవరోధాలు లేవన్నారు. బీసీల ఎదుగుదలకు క్రిమిలేయర్ గొడ్డలిపెట్టు అన్నారు. బీసీలకు క్రిమిలేయర్ ఎత్తివేయాలన్నారు. త్వరలో అన్ని శాఖల్లో సభ్యత్వ నమోదు చేపడతామన్నారు. ప్రతి బీసీ ఉద్యోగి సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. త్వరలో జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా మహా సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు వాడపల్లి సాయిబాబా, నల్ల సోమ మల్లయ్య, బీసీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ లక్ష్మీ, నవీన్, వేణు, నరేశ్, సత్యనారాయణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## రూ.50 లక్షలు ఇవ్వాలని లెటర్ రాసి పెట్టి వ్యాపారిపై హత్యాయత్నం : ఎస్పీ నితికా పంత్

కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: బీహార్ నుంచి ఆయుధాలు కొనుగోలు చేసి వ్యాపారిపై హత్యకు ప్రయత్నం చేసిన నిందితుడు ఫైనల్‌గా పోలీసులకు చిక్కాడు. ఒక పిస్తోల్, ఒక తపాంచ, రెండు మ్యాగ్జిన్లు స్వాధీనం చేసుకున్నారు. కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ వెల్లడించిన వివరాల ప్రకారం బీహార్ నుంచి అక్రమ ఆయుధాలు కొనుగోలు చేసి, బెదిరింపు లేఖలు రాసి హత్యాయత్నం చేసిన నిందితుడిని అరెస్టు చేసి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు.కౌటాల పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కౌటాల మండలానికి చెందిన ఒక బాధితుడు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి జూన్ నెల 12వ తేదీన తన ఫెర్టిలైజర్ షాప్ షెట్టర్‌కు.. చంద్రపూర్, మహారాష్ట్ర బస్ స్టాండుకి వచ్చి 50 లక్షల రూపాయలు సాయంత్రం కల్లా ఇవ్వాలని బెదిరించాడని.. ఇట్టి విషయాన్ని పోలీసులకు గానీ ప్రెస్‌కు గానీ తెలిపినచో, తుపాకితో కాల్చి చంపుతామని లేఖ రాసి పెట్టాడని ఎస్పీ తెలిపారు.ఈ ఏడాది సెప్టెంబర్ 09న ఫోన్ చేసి డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించాడని.. అక్టోబర్ 15న రోజున బాధితుని తమ్ముడు బైకుపై తన ఇంటికి వెళ్తుండగా, మార్గ మధ్యలో లైటు ఫోకస్ మొఖంపై కొట్టి ఆపడానికి ప్రయత్నించగా, ఆపకుండా వెళ్లడంతో, పెద్దగా శబ్దం చేసి చంపడానికి ప్రయత్నించాడని ఫిర్యాదు చేయగా.. దాని మీద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టాం. నేరస్థుడైన కుర్బంకర్ అజయ్‌ను మంగళవారం ఉదయం ముత్యంపేట క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న కౌటాల పోలీసులు అరెస్ట్ చేసి, నిందితుని వద్ద నుండి ఒక పిస్తోల్, ఒక తపంచా (దేశి కట్ట), రెండు మ్యాగజిన్ లు, 15 చిన్న బుల్లెట్లు (పిస్తోల్‌కు చెందినవి), ఒక పెద్ద బుల్లెట్ (తపంచాకి చెందినది), సెల్ ఫోన్, ఒక బైకు, ఇతర వస్తువులు స్వాధీన పరుచుకున్నారని ఎస్పీ నితిక పంత్ వివరించారు.



## పన్నులు సమయానికి చెల్లిస్తేనే పట్టణాభివృద్ధి

### మున్సిపాలిటీలపై ఆర్డీ నాగరాజు ఆకస్మిక తనిఖీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 02–నంద్యాల మున్సిపల్ కార్యాలయాన్ని అనంతపురం రీజినల్ డైరెక్టర్ నాగరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులు, శానిటేషన్ కార్యక్రమాల అమలు పై అన్ని మున్సిపాలిటీల్లో సమగ్ర పరిశీలనలు చేపట్టినట్లు తెలిపారు. నగరాభివృద్ధి కోసం ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం అత్యంత అవసరమని, పన్నులు చెల్లించకపోతే మౌలిక వసతుల పురోగతి మందగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.తనిఖీల్లో భాగంగా కుక్కల నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించి అక్కడి సౌకర్యాలు, సిబ్బంది పనితీరును పరీక్షించారు. అనంతరం కంపోస్టు యార్డ్‌లో శానిటేషన్ చర్యలను, వ్యర్థ నిర్వహణ వ్యవస్థను సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ బి శేషన్న. శానిటేషన్ సూపరైజర్ మురళీధర్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ స్థానాలకు పోటెత్తిన నామినేషన్లు..

### ఏర్పాట్లలో విఫలమైన ప్రభుత్వ యంత్రాంగం



కొల్లాపూర్ : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలో రెండో దఫా నామినేషన్ల ముగింపు రోజైన మంగళవారం సర్పంచ్, వార్డ్ మెంబర్ స్థానాలకు నామినేషన్లు వేసేందుకు నామినేషన్ కేంద్రాలకు అభ్యర్థులు భారీ ఎత్తున తరలివచ్చారు. సమయం సమీపిస్తుండడంతో తమ నామినేషన్ పత్రాలను ముందుగా తీసుకోవాలని అభ్యర్థులు పోటీ పడడంతో కొన్ని నామినేషన్ కేంద్రాలలో గందరగోళం నెలకొంది. సింగోటంలోని నామినేషన్ కేంద్రంలో సింగోటం, యన్మన్ బెట్ల, మాచినేనిపల్లి గ్రామాల నుంచి అభ్యర్థులందరూ నామినేషన్ కేంద్రంలోకి రావడంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది.పోలీసులు జోక్యం చేసుకొని అభ్యర్థులు కానివారిని నామినేషన్ కేంద్రం నుంచి బయటకు పంపించారు. సింగోటం, కుడికిల్ల, ఎల్లూరు, రామాపురం నామినేషన్ కేంద్రాలలో కూడా ఇదే గందరగోళ పరిస్థితి నెలకొన్నది. పెద్దకొత్తపల్లి, కోడేరు, పెంట్లవెల్లి మండలాల పరిధిలోని నామినేషన్ కేంద్రాలలో కూడా భారీ ఎత్తున అభ్యర్థులు తరలి రావడంతో నామినేషన్ కేంద్రాలన్నీ జనసంచారంతో నిండి ఉన్నాయి. అరకొర బందోబస్తు .. నామినేషన్ కేంద్రాలలో చివరి రోజైన మంగళవారం నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు తమ అనుచరులతో తరలి రావడంతో జన సందోహాన్ని కంట్రోల్ చేసేందుకు సరిపడా బందోబస్తు లేదు.నామినేషన్ కేంద్రాలలో ఇద్దరు చొప్పున మాత్రమే పోలీస్ బందోబస్తు ఉన్నది. చివరి రోజు నామినేషన్ వేసేందుకు వస్తున్న వారిని పోలీసులు కంట్రోల్ చేయలేని పరిస్థితి నెలకొన్నది. సమస్యాత్మక సున్నితమైన గ్రామాలలో సైతం సరిపడా బందోబస్తు లేకపోవడం విడ్డూరంగా ఉంది. నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ల ప్రక్రియ వరకు కొనసాగే అవకాశం ఉన్నది.

## కాంట్రాక్ట్ ప్రొఫెసర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆందోళన

రామగిరి, డిసెంబర్ 02 : విద్యార్థుల నుండి సేకరించిన నగదును దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీటెక్ కాలేజీ కాంట్రాక్ట్ ప్రొఫెసర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. నల్లగొండ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ విద్యార్థుల నుండి టాస్క్ పేరుతో రూ.3 లక్షలు వసూలు చేశారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, బీటెక్ కాలేజీ ప్రధాన గేటు వద్ద అఖిలపక్ష విద్యార్థి సంఘాలు మంగళవారం ఆందోళనకు దిగాయి. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ, బీసీ సంఘం, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులపై ఆర్థిక భారం మోపే చర్యలను తీవ్రంగా ఖండించారు.ఈ అంశంపై విశ్వవిద్యాలయం పూర్తిస్థాయి విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని విధుల్లో నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణే తమ లక్ష్యమని, విచారణ పూర్తయ్యే వరకు తమ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు వాడపల్లి నవీన్, బీసీ సంఘం నాయకులు కరుణాకర్, ఎస్‌ఎఫ్‌ఐ రవి, స్వేరో స్టూడెంట్ యూనియన్ సురేశ్, పీడీఎస్‌యూ నాయకులు హర్ష, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో కొత్తగా నాలుగు రోడ్లు..

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు దూసుకెళ్లొచ్చు..

విశాఖపట్టణం, డిసెంబర్ 2,విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ఏడు కీలక రహదారులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించడంతో, ఈ ప్రాజెక్టులను త్వరగా అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. అటవీ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. టీడీఆర్ల ప్రక్రియను వేగవంతం చేస్తూ, విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేలోపే.. ఈ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. నేరెళ్లవలస–తాళ్లవలస, వేపగుంట–పినగాడి, అడవివరం–శొంఠ్యాం, బోయపాలెం–కాపులుప్పాడ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని విమానాశ్రయ అధికారులు సూచించారని పేర్కొన్నారు. అడవివరం–శొంఠ్యాం రోడ్డు నిర్మాణంలో అటవీశాఖకు చెందిన భూములున్నాయి. ఈ సమస్య పరిష్కరించడానికి కలెక్టర్‌తో సంప్రదింపులు జరుపుతారు. గుత్తేదారులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే, జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోడ్డు పనులను పర్యవేక్షించడానికి ఒక ఏఈని బాధ్యుడిగా నియమిస్తారు. టీడీఆర్లను అందించే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక ప్రత్యేక బృందం పనిచేస్తుంది.విశాఖపట్నం చుట్టుపక్కల 8 జిల్లాలను అభివృద్ధి చేయడానికి విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఈ అథారిటీకి డిప్యూటీ సీఈవోగా వ్యవహరిస్తారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలోనే ఈ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తా. కేంద్రం నుంచి వచ్చే నిధులతో అనేక ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. ఈ అభివృద్ధిలో భాగంగా, ఎంఐజీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన 48 గంటల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ప్లాట్‌ను అప్పగించేలా చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం తాత్కాలికంగా వీఎంఆర్‌డీఏలో రిజిస్ట్రేషన్ డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. నవరించిన మాస్టర్‌ప్లాన్ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే 3,500 అభ్యర్థనలపై నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాలను వచ్చే నెల మొదటి వారంలో సాంకేతిక కమిటీకి అందజేస్తారు. ఆ కమిటీ పరిశీలించి, ఆమోదించిన వాటిపై మళ్లీ ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరిస్తారు. అలాగే, ఈ నెల 29న జరిగే బోర్డు సమావేశంలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ ప్రాజెక్టులలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో (పీపీపీ) చేపట్టేవి కూడా ఉన్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చే ఏడాదికి అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. ఆలోగా విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రహదారుల్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం వచ్చే పర్యాటకులు, అతిథుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుస్తున్న ఈ డబుల్‌డెక్కర్ బస్సులను సింహాచలం వైపు నడిపేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మార్పు వెనుక ప్రధాన కారణం, ప్రస్తుతం ఉన్న మార్గంలో బస్సులకు ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడమే. పర్యాటకులను ఎక్కువగా ఆకట్టుకుని, బస్సుల వినియోగాన్ని, తద్వారా ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నారు. ఈ కొత్త మార్పులో భాగంగా, అధికారులు శనివారం ఒక ట్రయల్‌రన్‌ను విజయవంతంగా నిర్వహించారు.విశాఖ వ్యాలీ మార్గం గుండా జాతీయ రహదారిపై హనుమంతువాక, అడవివరం ప్రాంతాల మీదుగా సింహాచలం వరకు ప్రయాణించి, తిరిగి బీచ్‌రోడ్డుకు చేరుకుంది. ఈ విషయాన్ని సిబ్బంది తెలిపారు. నెల రోజుల క్రితం, ఓపెన్‌టాప్ డబుల్‌డెక్కర్ బస్సును అందుబాటులోకి తెచ్చినప్పుడే, ఈ రెండు బస్సులను ఆర్కేబీచ్, తొట్లకొండ ప్రదేశాల నుంచి బీచ్‌రోడ్డు మీదుగా సింహాచలం వరకు నడిపే ఆలోచన ఉందని అధికారులు అప్పట్లోనే తెలిపారు. ఇప్పుడు ఆ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో పర్యాటకులకు కొత్త అనుభూతిని అందించేందుకు ప్రభుత్వం 'హాఫ్ ఆన్ హాఫ్ ఆఫ్' పేరుతో రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రవేశపెట్టింది. ఆగస్టులో ప్రారంభమైన ఈ బస్సులు ఆర్కే బీచ్ నుండి తొట్లకొండ వరకు నడుస్తున్నాయి. ఈ బస్సులో మొత్తం 11 స్టాపులలో ఆగుతూ పర్యాటక ప్రదేశాలను చూసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఎత్తైన డబుల్ డెక్కర్ బస్సు పైనుండి నగరాన్ని, సముద్రాన్ని వీక్షించడం ఒక అద్భుతమైన అనుభూతినిస్తుంది.విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ బస్సుల్లో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 టికెట్ ధరతో (జీఎస్టీ అదనం). ఈ బస్సుల ద్వారా రోజుకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఆదాయం వస్తోందని చెబుతున్నారు. ప్రారంభంలో రోజుకు రూ.2వేల నుంచి రూ.3వేల ఆదాయం మాత్రమే వచ్చేది.. తర్వాత పర్యాటకుల ఆదరణ పెరిగింది. ఈ డబుల్ డెక్కర్ బస్సులు విశాఖలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన ఆర్‌కే బీచ్, టీయూ 142, కురుసురా మ్యూజియం, కైలాసగిరి, విశాఖ మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్, రుషికొండ వేంకటేశ్వరస్వామి దేవాలయం, తెన్నేటి పార్కు, తొట్లకొండ మార్గంలో ప్రయాణిస్తాయి. కొన్ని సంస్థలు ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సులను మొత్తంగా బుక్ చేసుకుంటున్నాయి. మొత్తం మీద విశాఖపట్నంలో నడుస్తున్న డబుల్ డెక్కర్ బస్సుల్ని సింహాచలం వరకు పొడిగించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

# పార్లమెంట్ లో రామ్మోహననాయుడు వర్సెస్ మిధున్ రెడ్డి




విజయవాడ, డిసెంబర్ 2,అధికారంలో ఉంటే ఏది పడితే అది మాట్లాడితే చెల్లుబాటు అవుతుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదే రివర్స్ అవుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికిఅటువంటి పరిస్థితి ఎదురయింది. ఈరోజు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఏపీలో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడారు. తన సొంత నియోజకవర్గంలో తనకు ఎదురైన పరిణామాలను వివరించారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదని.. ప్రత్యర్థులపై కేసులు, అరెస్టులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో కేంద్రమంత్రికి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీటైన సమాధానం చెప్పారు. జగన్మోహన్ రెడ్డి వైఖరి పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు ఒక్కసారిగా విరుచుకు పడుతుంటే పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సైలెంట్ కావాల్సి వచ్చింది. అయితే ఇదే మిధున్ రెడ్డి ఓ ఐదేళ్ల కిందట రామ్మోహన్ నాయుడు విషయంలో వ్యవహరించిన తీరు ఇప్పుడు చర్చకు వస్తోంది. నిండు సభలో సాటి తెలుగు ఎంపీ అని చూడకుండా.. కూర్చోరా భాయ్ నువ్వు మాట్లాడింది చాలు అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడారు. సీన్ కట్ చేస్తే సరిగ్గా ఐదేళ్ల తర్వాత చిన్న వయసులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు ఉండగా? అప్పటికి ఇప్పటికీ అదే ఎంపి స్థానంలో ఉన్నారు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి.ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల్లో సైతం ఆ పార్టీ జైత్రయాత్ర కొనసాగింది. 25 పార్లమెంట్ స్థానాలకు గాను 22 చోట్ల గెలిచింది ఆ పార్టీ. తెలుగుదేశం పార్టీ కేవలం మూడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. శ్రీకాకుళం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు నుంచి గల్లా జయదేవ్, విజయవాడ నుంచి కేశినేని నాని మాత్రమే తెలుగుదేశం పార్టీ తరపున గెలిచారు. అయితే సభలో ముగ్గురు టిడిపి ఎంపీలు ఉన్న గట్టిగానే వాయిస్ వినిపించేవారు. ముఖ్యంగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక వాగ్ధాటితో పార్లమెంటులో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు అధికారపక్షం తో పాటు విపక్షాలు సైతం ఆసక్తిగా గమనించేవి. చివరకు ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఆశ్చర్యంగా చూసేవారు. ఒక విధంగా చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు పనితీరును గుర్తించి చిన్న వయసులోనే పౌర విమానయాన లాంటి పెద్ద శాఖను అప్పగించారు. ఒక విధంగా చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు గుర్తింపు వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రచ్చగొట్టే ధోరణి ఉంది. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ఐదేళ్ల కాలంలో బాగానే ఎండగట్టారు రామ్మోహన్ నాయుడు.రామ్మోహన్ నాయుడు మూడుసార్లు ఎంపీగా గెలిచారు. అదే సమయంలో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సైతం రాజంపేట నుంచి వరుసగా హ్యాట్రిక్ విజయం సాధించారు. అయితే రామ్మోహన్ నాయుడుకు క్లీన్ ఇమేజ్ ఉంది. ఆయనను ఓడించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. అయితే రామ్మోహన్ నాయుడు ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఈరోజు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అయితే ఏపీలో అరాచకాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పగా.. సభలో ఉన్న పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గట్టిగానే బదులు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ఆస్తులు, వివాదాలు, కేసులు, పాలన, ప్రత్యర్థులను వెంటాడిన తీరు, ఏపీ ఏ విధంగా నష్టపోయింది అనే అంశాలను గుక్క తిప్పుకోకుండా చెప్పగలిగారు రామ్మోహన్ నాయుడు. దీంతో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మౌనంగా ఉండి పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి రామ్మోహన్ నాయుడు విషయంలో గతంలో వ్యవహరించిన వీడియోను ఎక్కువ మంది వైరల్ చేస్తున్నారు. నాటి మిథున్ రెడ్డి ప్రవర్తనకు ఇప్పుడు దీటైన సమాధానం చెప్పారంటూ రామ్మోహన్ నాయుడుకు అభినందనలు వెలువెత్తుతున్నాయి.

# చంద్రబాబుపై కేసులు క్లోజ్

విజయవాడ, డిసెంబర్ 2, వైఎస్ జగన్ హయాంలో చంద్రబాబుపై పెట్టిన మరో కేసు కోర్టులో తెలిపింది. లిక్కర్ పాలసీ అక్రమాల కేసులో దర్యాప్తు పూర్తయినట్లుగా సీఐడీ కోర్టుకు తెలిపింది. అక్రమాలు జరిగినట్లుగా ఆధారాలేమీ లేకపోవడంతో కేసును క్లోజ్ చేస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2023 అక్టోబర్ 30న ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు జరిగాయని సీఐడీ కేసు నమోదు చేసింది. 2014–19 మధ్య ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు, డిస్టిలరీలకు అర్హత లేకపోయినా లైసెన్సులు ఇవ్వడం, కొంతమంది సప్లయర్లకు ప్రయోజనాలు కల్పించారని కేసులు నమోదు చేశారు. సీఎంగా ఉన్న సమయంలో మద్యం తయారీ కంపెనీలకు అనుమతుల విషయంలో చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సీఐడీ అభియోగాలు మోపింది. పీసీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా చంద్రబాబు సర్కార్ వ్యవహరించిందని ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ మేరకు ఏపీ బేవరేజేస్ ఎండీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1 గా సుధాకర్, ఏ2 కొల్లు రవీంద్, ఏ3 చంద్రబాబు పేర్లను ఏపీ సీఐడీ నమోదు చేసింది. వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చినప్పటికీ 2023లో రెండు బేవరేజీలు, మూడు డిస్టిలరీలకు లబ్ది చేకూర్చేందుకు మద్యం పాలసీని మార్చారని అప్పటి ఏబీ బేవరేజెస్ ఎండీ ఫిర్యాదు చేశారు. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం కలిగేలా 2012 ఎక్సైజ్ పాలసీని మార్చారని .. 2015లో కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకు వచ్చిన ప్రభుత్వానికి పన్నులు రాకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంస్థ ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. అయితే అప్పటి , ఇప్పటికి బేవరేజెస్ ఎండీలు.. ఎలాంటి అవకతవకలు జరగలేదని.. ఆధారాల్లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆధారాలు లేని విషయాన్ని సీఐడీ కోర్టుకు తెలిపింది. దాంతో కోర్టు మూసివేసింది.ఇటీవలే చంద్రబాబుపై గత ప్రభుత్వం పెట్టిన ఫైబర్‌నెట్ కేసును కూడా కోర్టు మూసివేసింది. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, సంస్థకు ఎటువంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని సీఐడీ దర్యాప్తులో తేలింది. ఈ కేసుకు సంబంధించి ఫైబర్‌నెట్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. మధుసూదన రెడ్డి, ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ ఏసీబీ కోర్టుకు హాజరయ్యి.. సీఐడీ సమర్పించిన తుది నివేదికతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, కేసు మూసివేతకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు లిఖితపూర్వకంగా, మౌఖికంగా కోర్టుకు తెలిపారు.

# వైకుంఠ దర్శనానికి 24 లక్షల మంది దరఖాస్తులు





తిరుమల, డిసెంబర్ 2,కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమలలో డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకూ వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లను ఈ డిప్ ద్వారా కేటాయిస్తున్నారు. మొదటి మూడు రోజుల టోకెన్లను ఈ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ డిప్ రిజిస్ట్రేషన్ కోసం భారీ స్పందన వచ్చింది. ఏకంగా 24 లక్షల మంది వైకుంఠ ద్వార దర్శనాలకు నమోదు చేసుకున్నారు.తిరుమల వైకుంఠ ద్వార దర్శనాల కోసం భారీగా డిమాండ్ వచ్చింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని డిసెంబర్ 30వ తేదీ నుంచి పది రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలను కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని మొదటి మూడు రోజులకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను తిరుమల తిరుపతి దేవస్థానం ఈ డిప్ ద్వారా కేటాయించనుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించగా.. ఈ–డిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు సోమవారం సాయంత్రంతో ముగిసింది. డిసెంబర్ 30,31, జనవరి ఒకటో తేదీకి సంబంధించి మొత్తం లక్షా 80 వేల వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు అందుబాటులో ఉన్నాయి.అయితే1.80 లక్షల టోకెన్ల కోసం ఏకంగా 24 లక్షల మందికిపైగా భక్తులు ఈ–డిప్ ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ విషయాన్ని టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి పర్వదినం కావటం.. ఆ మరుసటి రోజైన డిసెంబర్ 31 ద్వాదశి, జనవరి 1 నూతన సంవత్సరం కావటంతో భక్తులు భారీగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మూడు రోజులకు గానూ 9.6 లక్షల రిజిస్ట్రేషన్ల ద్వారా 24,05,237 మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనాల కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ డిప్ లాటరీని డిసెంబరు 2న తీయనున్నారు. ఇందులో ఎంపికైన భక్తులకు టీటీడీ టోకెన్లు కేటాయించనుంది.మొదటి మూడు రోజుల తర్వాత మిగిలిన ఏడు రోజులు శ్రీవారి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. అలాగే 300 రూపాయల దర్శనం టోకెన్లు రోజుకు 15 వేల చొప్పున జారీ చేయనున్నారు. శ్రీవాణి టికెట్లను కూడా రోజుకు వేయి చొప్పున కేటాయిస్తారు. డిసెంబర్ ఐదో తేదీన వీటిని ప్రత్యేకంగా టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే తిరుపతి స్థానికులకు కూడా శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 6, 7,8వ తేదీలలో ఆఖరి మూడు రోజులు రోజుకు 5వేల టోకెన్లు చొప్పున స్థానికులకు కేటాయిస్తారు. ఈ టికెట్లను డిసెంబర్ 10న విడుదల చేస్తారు. వైకుంఠ ద్వారా దర్శనాల నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.మరోవైపు తిరుమల తరహాలోనే టీటీడీ పరిధిలోని ఇతర ఆలయాలలోనూ భక్తులకు నిత్యాన్నదానం అమలు చేయనున్నారు. భక్తులకు అన్నప్రసాదాలను రుచిగా, శుచిగా, నాణ్యంగా అందించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం అధికారులతో సమీక్షించిన టీటీడీ ఈవో.. పలు అంశాలపై చర్చించారు. టీటీడీ ఆలయాలలో అన్నప్రసాదాల పంపిణీ నేపథ్యంలో.. అన్నప్రసాదాల తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. టీటీడీ ఆలయాలలో ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాల వివరాలతో రోజువారీ నివేదిక రూపొందించాలన్నారు. టీటీడీలోఅన్య మతస్తులు ఉంటే వారిని గుర్తించాలని.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై నివేదిక తయారు చేయాలని టీటీడీ ఈవో అధికారులను ఆదేశించారు.

# ఇద్దరు వన్యప్రాణుల వేటగాళ్లు అరెస్ట్...రిమాండ్

సత్తుపల్లి సత్తుపల్లి అడవి ప్రాంతంలో వన్యప్రాణాలను వేటగాళ్లు వేటాడుతూ అక్రమ వేట కొనసాగిస్తుండటంతో డీఎఫ్వో సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఏసీఎఫ్ మంజుల, నేతృత్వంలో జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు సత్తుపల్లి అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక దాడి నిర్వహించి విచారణ చేపట్టారు..టాస్క్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో విచారణను వేగవంతం చేసి వేటగాళ్లు వేటాడిన ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ వేటకు సంబంధించిన ఆధారాలను పొంది నేరస్థలను గుర్తించి అరెస్టు చేసి ౹ఉ ఫారెస్ట్ యాక్ట్?1967, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్?1972లోని సంబంధిత విభాగాల కింద వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, సత్తుపల్లి ఆదేశాల మేరకు నిందితులను రిమాండ్కు తరలించారు.

# బీజేపీ గూటికి విడుదల రజనీ...

గుంటూరు, డిసెంబర్ 2, చిలుకలూరిపేట వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి విడదల రజనీ వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన చేస్తారని అంటున్నారు. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతంలో హడావుడి చేసే ఆమె ఇటీవల రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. విడదల రజనీ గత ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అక్కడ అయితే గెలవడం కష్టమని 2019లో తాను పోటీ చేసి గెలిచిన చిలుకలూరిపేట నియోజకవర్గానికే మళ్లీ వచ్చారు. అక్కడ ఏడాదిగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ఇటీవల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి .. గుంటూరు జిల్లాలో ఇంచార్జులను మార్చాని నిర్ణయించుకున్నారు. రేపల్లెలో పార్టీ నేతలు ఎవరూ బలంగా లేకపోవడం, సామాజిక సమీకరణాలతో విడదల రజనీని అక్కడ పని చేసుకోవాలని సూచించారు. విడుదల రజనీ భర్త కాపు సామాజికవర్గం, ఆమె ముదిరాజ్ వర్గానికి చెందిన వారు. ఈ కారణంగా రేపల్లెలో అయితే సామాజికపరంగా కలసి వస్తుందని అక్కడకు వెళ్లి పని చేసుకోవాలని సూచించారు. రేపల్లె వైసీపీ నేత మోపిదేవి వెంకటరమణారావు టీడీపీలో చేరిపోయారు. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు. ఆయన మళ్లీ వైసీపీలోకి వచ్చే అవకాశం లేదు. అలాగే గత ఎన్నికల్లో వైసీపీ త రపున పోటీ చేసిన మాజీ మంత్రి ఈపూరి సీతారావమ్మ కుమారుడు ఈపూరి గణేష్ సమర్థంగా పని చేయడం లేదని ఆయన వల్ల కాదని వైసీపీ అధినాయకత్వం క్లారిటీకి వచ్చింది. అందుకే మార్చాలని నిర్ణయించుకుంది.కానీ టీడీపీకి కంచుకోట లాంటి రేపల్లే నియోజవకర్గానికి వెళ్లి తాను మరోసారి రాజకీయంగా బలవడానికి సిద్ధంగా లేనని విడదల రజనీ చెబుతున్నట్లుగా తెలుస్తోంది.

# వైసీపీలోనే ఉంటామంటున్న ఎమ్మెల్సీలు

విజయవాడ, డిసెంబర్ 2,వైసీపీ 2024 ఎన్నికల్లో చెలరేగిన పరాజయం తర్వాత, పార్టీలో అసంతృప్తి మొదలైంది. ఈ ఆరుగురు ఎమ్మెల్సీలు 2024–2025 మధ్య కాలంలోనే తమ రాజీనామాలు సమర్పించారు. పార్టీ నిర్వహణలో అసంతృప్తి, వ్యక్తిగత కారణాలు, కూటమి వైపు మొగ్గ చూపడం వంటి కారణాలతో వారు రాజీనా ఇచ్చారు. చైర్మన్ మోషేన్ రాజు ఈ రాజీనామాలను ఆమోదించలేదు. తమ రాజీనామాలు ఆమోదించడం లేదని.. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హైకోర్టుకు వెల్లారు. నవంబర్ 26న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చైర్మన్ మోషేన్ రాజుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జయమంగళ వెంకటరమణ రాజీనామా చేసి ఏడాది గడుస్తున్నా నిర్ణయం తీసుకోకపోవడం అక్రమం, ఏకపక్షపాతం, ప్రక్రియల దుర్వినియోగం గా హైకోర్టు భావించింది. మండలి చైర్మన్‌కు 4 వారాల్లోపు విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించింది.ఈ ఆదేశాలతో ఆరుగురు ఎమ్మెల్సీలు సోమవారం విజయవాడలోని మండలి కార్యాలయంలో చైర్మన్‌ను కలిశారు. వారు వ్యక్తిగతంగా హాజరై, రాజీనామాలు ఆమోదించాలన్నారు. చైర్మన్ మోషేన్ రాజు హైకోర్టు ఆదేశాల ప్రకారం 4 వారాల్లోపు విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలి. ఈ ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికి కూటమి పార్టీల్లో చేరిపోయారు. పోతుల సునీత, జకియా ఖానం బీజేపీలో చేరారు. జయమంగళ వెంకటరమణ జనసేన పార్టీలో చేరారు. మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ చక్రవర్తి టీడీపీలో చేరారు. వీరి రాజీనామాలు ఆమోదిస్తే.. ఆరు స్థానాలు ఖాళీ అవుతాయి. వాటికి ఉపఎన్నికలు వస్తే వైసీపీ ఒక్క చోట కూడా గెలిచే అవకాశం లేదు. సభలో బలం లేదనందున అన్ని సీట్లు మళ్లీ కూటమి గెలిచే అవకాశం ఉంది. అందుకే వైసీపీకి చెందిన శానసమండలి చైర్మన్ మోషన్ రాజు ఆమోదించేదుకు ఆలస్యం చేస్తున్నట్లుగా టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఆ ఇద్దరు యూ టర్న్‌రాజీనామాలు చేసిన ఆరుగురు వైసీపీ ఎమ్మెల్సీల్లో ఇద్దరు వెనక్కి తగ్గుతున్న సూచనలు కనిపిస్తున్నారు. మండలి చైర్మన్ గా కూడా ఉన్న జకియా ఖానం తన రాజీనామ లేఖను ఉపసంహరించుకున్నట్లు శాసన మండలి చైర్మెన్ మోషేన్ రాజుకు చెప్పారు. రాజీనామాపై విచారణకు వచ్చిన ఆమె విచారణలో రాజీనామా ఉపసంహరమ లేఖ రాసి ఇచ్చిన ట్లుగా తెలుస్తోంది. 13 –5–2025 న ఎమ్మెల్సీ పదవికి రాజీనామ చేశారు జకియా ఖానం. పునరాలోచనకు ఛైర్మెన్ మోషేన్ రాజు సమయం ఇవ్వడంతో తాను పునరాలోచన చేసుకున్నానని రాజీనామా లేఖ ఉపసంహరించుకున్నానని ఛైర్మెన్ మోషేన్ రాజుకు లేఖ ఇచ్చారు. జకియాఖానం నిర్ణయాన్ని ఆమోదిస్తూ ఆమె రాజీనామా లేఖను తిరస్కరించారు. మరో ఎమ్మెల్సీ పోతుల సునీత విచారణకు హాజరు కాలేదు. పోతుల సునిత విచారణ హాజరు కాకపోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గతంలో టీడీపీలో ఉండే ఆమె.. తర్వాత వైసీపీలో చేరారు. వైసీపీలో పోటీకి అవకాశం రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. వైసీపీలో ఉన్నప్పుడు చంద్రబాబు కుటుంబంపై అనుచితంగా మాట్లాడటంతో నారా లోకేష్ ఆమెపై పరువు నష్టం కేసులు వేశారు. టీడీపీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. కానీ టీడీపీలో చేర్చుకోలేదు. దాంతో బీజేపీలో చేరారు. జకియా ఖానం కూడా టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదట్లో నారా లోకేష్ ను కలిశారు. కానీ ఆమెను చేర్చుకునే విషయంలో కడప జిల్లా నేతలు అంగీకరించకపోవడంతో పట్టించుకోలేదు. దాంతో ఆమె బీజేపీలో చేరారు. జకియా ఖానం, పోతుల సునీత ఇద్దరూ బీజేపీలో చేరారు.

# రబీ సీజన్ ఆరుతడి పంటలకే ప్రాధాన్యం

## ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు నీటివిడుదల ( జిల్లా కలెక్టర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 02 :రబీ సీజన్‌లో వరికి బదులుగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్, రోడ్లు?భవనాల శాఖ మంత్రి బీసీ. జనార్ధన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన జరిగిన నీటిపారుదల సలహా మండలి సమావేశంలో మంత్రులు ప్రజాప్రతినిధులతో కలిసి రబీ సాగునీటి పరిస్థితిపై విస్తృత చర్చ నిర్వహించారు.మంత్రులు మాట్లాడుతూ కేసీ కెనాల్, ఎస్సార్బీసీ, తెలుగు గంగ ఆయకట్టుల పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు పునర్నిర్మాణంలో ఉండటం వల్ల ఈ సీజన్‌లో కేసీ కెనాల్‌లో 0?150 కిలోమీటర్ల పరిధికి నీరు అందించడం సాధ్యం కాదని వివరించారు. రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగు గంగ పరిధిలో మార్చి చివరి వరకు సాగునీరు అందించనున్నట్లు వెల్లడించారు.కర్ణాటక?ఏపీ ప్రభుత్వాల సమన్వయంతో తుంగభద్ర గేట్ల నిర్మాణం జరుగుతున్నందున తాత్కాలిక ఇబ్బందులు తప్పవని, కానీ భవిష్యత్తులో పెద్ద సమస్యలు రాకుండా ఉండేందుకు ఈ మరమ్మత్తులు తప్పనిసరి అని మంత్రులు పేర్కొన్నారు. అవసరమైతే రివర్స్ పంపింగ్ వంటి ప్రత్యామ్నాయాలు కూడా పరిశీలిస్తామని తెలిపారు. రైతు ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని, నీటి సంఘాల సమావేశాలకు రైతులను ప్రత్యక్షంగా ఆహ్వానించడం కూడా ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రణాళిక ప్రకారం సాగునీటిని అందించినట్లు తెలిపారు. ఎస్సార్బీసీ ద్వారా చివరి ఆయకట్టు వరకు రబీ నీటివిడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తెలుగు గంగ పరిధిలో మార్చి 31 వరకు ఆరుతడి పంటలకు మాత్రమే నీటివిడుదల సాధ్యమని, దిగువ ప్రాంతాలకు వరి నీరు ఇవ్వడం కష్టమవుతోందని వివరించారు. కేసీ కెనాల్‌లో గేట్ల మరమ్మత్తుల కారణంగా 48 వేల ఎకరాలకు నీరు అందించడం కష్టసాధ్యమైంది అని తెలిపారు. రైతులు నష్టపోవకుండా ముందుగానే అవగాహన తీసుకురావాలని సూచించారు.ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఆయకట్టు అంతటా నీటివిడుదల జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనసభ్యులు భూమా అఖిలప్రియ చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని కోరగా, కలెక్టర్ ప్రస్తుతం జిల్లాకు 16 టీఎంసీలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సిద్ధాపురం చెరువు ద్వారా 23 వేల ఎకరాలకు నీటి పంపిణీ పూర్తి చేయాలని కోరారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పంటలు మునిగిన రైతులకు నష్టపరిహారం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.సమావేశంలో జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, అనేక ప్రాంతాల ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, సాగునీటి సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మంగళవారం ను పురస్కరించుకొని శ్రీ శ్రీ జమ్ములమ్మకు ప్రత్యేక అలంకరణ...



విభారే న్యూస్ డిసెంబర్ 2 ఎమ్మిగనూరు..స్థానిక సొగనూరు రోడ్డులో వెలసిన శ్రీ శ్రీ జమ్ములమ్మ దేవి ఆలయంలో మార్గశిర మాసం ద్వాదశి తిథి సందర్భంగా మంగళవారం రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి విశేషంగా అలంకరణ చేశారు. ప్రాతః కాలంలోనే అమ్మవారికి అభిషేకం అర్చన పూల అలంకరణ చేసి నిమ్మకాయల మాల వేసి ప్రసాదాన్నినివేదించి మహా మంగళ హారతి ఇచ్చారు అమ్మ వారిని దర్శించుకుని తమ తమ మొక్కులు తీర్చుకోవ డానికి భక్తులు తండోపతం డాలుగా వచ్చారు. అమ్మవారిపూజ కార్యక్రమాలున్నియు ఆలయ ధర్మకర్త తట్టేబుడ్డప్ప వారి కుటుంబ నిర్వహించేదరు.


## రేపు పౌర్ణమి సందర్భంగా సూర్య దేవాలయంలో శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము..



విభారే న్యూస్ డిసెంబర్ 2 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్త శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీసూర్య నారాయణ స్వామి వారి దేవాలయంలో 04-12-2025, గురువారం, మార్గశిర పౌర్ణమి సందర్భంగా శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వారి వ్రతములు అత్యంత వైభవోపేతంగా జరుగును..శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం, శ్రీమన్నారాయణ నుకి అత్యంత ప్రియమైనది.కావున భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వారి కృప కు పాత్రులై తమ ఇష్ట కామ్యాలను పొందగలరు.గమనిక:-ప్రధానంగా వ్రతం చేస్తున్న భక్తులు దయచేసి ఉదయం 8:30 గంటలకు దేవాలయం లో సిద్ధం గా ఉండగలరు. భక్తులు సంప్రదాయ దుస్తులతో రావాలని మనవి.. వ్రతములో భక్తులు దయచేసి పూజారికి సహకరించగలరు.వ్రతం ప్రధానంగా - 1116/-వ్రత సంకల్పం - 116/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ -7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు.. 8896123777ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు..08518-234388

## రేపు సూర్య దేవాలయంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు..

విభారే న్యూస్ డిసెంబర్ 2 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్తశ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి ఆశీస్సులతో సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో 04-12-2025 గురువారం నాడు దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడును. ఈ సందర్భంగా 02-12- 2025న దత్త స్తవము,సిద్ధమంగళ స్తోత్రము పారాయణ జరుగును. 03-12-2025న దత్తాత్రేయ స్తోత్రము, ఘోర కష్ట ఉద్ధారణ స్తోత్రము పారాయణ జరుగును. గురు చరిత్ర పారాయణ చేయదలచుకున్న భక్తులు ఈ రెండు రోజుల్లో పారాయణ పూర్తి చేసుకొని దత్త జయంతి రోజున అర్చన చేసుకొనవలెను. 04-12-2025న ఉదయము దత్తాత్రేయ స్వామి వారికి తైలాభిషేకాలు, ధాన్య హారతి మరియు హోమము విశేషంగా నిర్వహిచబడును. సాయంత్రం పల్లకి సేవ, కాగడ హారతి మరియు ఊంఝుల్ సేవ నిర్వహించబడును. సంతాన సమస్యలు కల భక్తులు స్వామి వారికి జరుగు ఊంఝుల్ సేవ చేసుకొన్న దోషనివారణ జరిగి సంతాన పాత్రులు కాగలరు. దత్తాత్రేయ స్వామి వారికి నిర్వహించు సేవల రుసుముధాన్య హారతి......రు. 100/-తైలాభిషేకం.....రు. 200/-దత్త హోమము....రు. 3500/-హోమ సంకల్పము..రు. 116/-కాగడ హారతి ... రు. 116/-ఊంఝుల్ సేవ ...రు. 200/-వివంˇములకు సంప్రదించవలసిన నెం:జి.ప్రద్యుమ్న కుమార్ శర్మ944061 6198 ; 9963876235 .దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు..88961 23777.



## దివ్యాంగుల దినోత్సవం ఘనంగా చేయాలి

### సంఘం గౌరవ అధ్యక్షులు డా. రవి కృష్ణ సూచనలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 02-ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వారికి అవసరమైన సహాయసదుపాయాలు అందించేలా కార్యక్రమాన్ని రూపు దిద్దుతున్నామని తెలిపారు.ఎన్ని మంది పాల్గొంటారు, ఏఏ సేవలు అందించాలి, కార్యక్రమ స్థలం, వ్యవస్థాపక చర్యలు వంటి అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చ జరిగింది.ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, హనీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## ఐఏఎస్ అధికారి కుమార్తె మాధురి మృతి :సమగ్ర విచారణ కోరుతున్న సిపిఐ




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 02-నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లి తండాకు చెందిన ఐఏఎస్ అధికారి చిన్న రాముడు కుమార్తె మాధురి ఆత్మహత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. ఈ ఏడాది మార్చి 7న మాధురి?రాజేష్ నాయుడు మహానంది ఆలయంలో కులాంతర వివాహం చేసుకున్నారని, కుటుంబ సభ్యుల అంగీకారంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కూడా జరిగిందని ఆయన చెప్పారు. ఆ తరువాత పోలీసుల సమక్షంలో మాధురి ఉద్యోగం వచ్చిన తర్వాతే సంసార జీవితం కొనసాగిస్తానని రాతపూర్వకంగా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.తాడేపల్లిలో తల్లిదండ్రుల వద్ద ఉండగా మాధురి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరమని పేర్కొన్నారు.ఈ ఘటనలో వాస్తవాలను వెలికి తీయకపోతే రెండు కులాల మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించిన ఆయన, ఉన్నతాధికారులు తక్షణమే నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కాలుష్య నియంత్రణ దినోత్సవం అవగాహన కార్యక్రమం

### పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు సూచనలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి , డిసెంబర్ 02:జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఎస్. వెంకట రామి రెడ్డి, డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి, కర్నూలు ప్రాంతీయ కార్యాలయానికి చెందిన పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా "హరిత భవిష్యత్తు కోసం స్థిర జీవనం" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణ అనుకూల జీవన విధానాలు, పునర్వినియోగం, వనరుల సంరక్షణ, చెట్ల పెంపకం వంటి చర్యలు అత్యవసరమని వారు సూచించారు.పర్యావరణ రక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పుస్తక ఆవిష్కరణ..

విభారే న్యూస్ డిసెంబర్ 2 ఎమ్మిగనూరు..వికలాంగుల హక్కుల చట్టం - 2016, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమాలు - 2023 తెలుగు, ఇంగ్లీషు కు సంబంధించిన పుస్తక ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విజువల్లి చాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన కర్నూలు జిల్లా శాఖ ప్రెసిడెంట్ వీరేష్ ,గిరి బాబు మరియు శైలజ స్టేట్ ఉమెన ప్రెసిడెంట్ వారి బృందం జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ ఆవరణలో సర్ లుయిస్ బ్రైలీ విగ్రహం స్థాపించడానికి అవసరమైన స్థలం అసిస్టెంట్ డైరెక్టర్ డిజేబుల్ వారి కార్యాలయం పరిసరాలలో కేటాయించినట్లు అయితే జనవరి 4న లోగా విగ్రహాన్ని స్థాపించటానికి కావలసిన ఏర్పాట్లు చేసుకుంటామని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సామాజికవేత్త డాక్టర్ మల్లెలల్లైడ్ రాజు ఆధ్వర్యంలో కర్నూలు విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ మరియు ఏడి డిజేబుల్ ఫాతిమా రయిస్ పాల్గొన్నారు.



## 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాల లో ప్రత్యేక శిబిరంలో నిర్వహిస్తున్నారు.








విభారే న్యూస్ డిసెంబర్ 2 ఎమ్మిగనూరు..ఎమ్మిగనూర్ సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వారు 01-12-2025 నుండి 07-12-2025 వరకు సమీపం లోని కడిమెట్ల గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ కాంప్ (ప్రత్యేక శిబిరమ్) నిర్వహిస్తున్నారు.ఇందులో బాగంగా కడిమెట్ల గ్రామంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వారు ఆద్వర్యంలో మొదటి రోజు నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాలను వినియోగించరాదని అవగాహన, ర్యాలీని నిర్వహించారు. అలాగే మంగళవారం రోజున ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని గ్రామ ప్రజలకు, పాటశాల విద్యార్థులకు ర్యాలీ నిర్వహించి వివరించారు.ఈ కార్యక్రమంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధాకర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.రఘు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధి కి సహకరించండి:: కమిషనర్ శేషన్న

### బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 02-నంద్యాల పట్టణ అభివృద్ధికి ప్రతి పౌరుడు పన్నులు సమయానికి చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడిన ఆయన ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులు ఖాళీ స్థలాల పన్నులు నీటి కుళాయి పన్నులు సకాలంలో చెల్లించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పట్టణంలో 49994 అసెస్మెంట్లు ఉండగా వాటికి 35 కోట్లు 28 లక్షలు 25 వేల రూపాయల డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. నవంబర్ చివరి నాటికి 14 కోట్లు 50 లక్షలు వసూలు కాగా ఇంకా 20 కోట్లు 74 లక్షలు బకాయి ఉన్నాయని చెప్పారు. నీటి పన్నులకు సంబంధించి పట్టణంలో 32680 కనెక్షన్లు ఉన్నాయని వాటికి 11 కోట్లు 74 లక్షల డిమాండ్ ఉండగా ఇప్పటి వరకు 3 కోట్లు 86 లక్షలు వసూలు అయినట్లు తెలిపారు. ఇంకా 7 కోట్లు 88 లక్షలు బకాయిలుగా ఉన్నాయని చెప్పారు. పట్టణంలో 2962 ఖాళీ స్థలాలు ఉండగా వాటికి 1 కోటి 17 లక్షల 32 వేల రూపాయల డిమాండ్ ఉందని ఇప్పటి వరకు 42 లక్షలు మాత్రమే వసూలయ్యాయని ఇంకా 1 కోటి 34 లక్షలు బకాయిలుగా ఉన్నట్లు కమిషనర్ వెల్లడించారు. రెవెన్యూ సెక్షన్‌లో సిబ్బంది కొరతతో సమస్యలు వస్తున్నా పన్నుల వసూళ్లను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ ప్రజలు అన్ని రకాల పన్నులను వెంటనే చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ శేషన్న కోరారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**